ప్రజా సమస్యలకు రక్ష..
జగనన్న సురక్ష

• ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: జగనన్న సురక్ష పథకం ప్రజా సమస్యల పరిష్కారానికి రక్షగా ఉంటుందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు మండలంలోని వంతరాం, అంపావల్లి సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష పథకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వారికి కావాల్సిన ముఖ్య సేవలకు సంబంధించి తక్షణమే పరిష్కరించే విధంగా జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ప్రజలు వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా వలంటీర్లే ఇంటింటికి వచ్చి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకంతో సేవలు మరింత సులువుగా, పైసా ఖర్చు లేకుండా, ఎటువంటి శ్రమ పడకుండా, ఎంతో కాలం నుంచి పరిష్కారానికి నోచుకోని సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, ఎంపీడీఓ విజయలక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు బి.హేమలత, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, సర్పంచ్‌లు పాపారావు, విజయ, సుందరరావు, పలగర సహకార సంఘం అధ్యక్షుడు జి.పకీరునాయుడు, జగన్, మండల సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, జి.సత్యనారాయణ, టి.ప్రసాద్, ఎస్.భాస్కరరావు, వై.జాన్, జ్యోతీష్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


బలిజిపేట: వంతరాంలో లబ్ధిదారుకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

ప్రజలందరికీ శ్రీరామ రక్ష

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలులోకి తెచ్చిన జగనన్న సురక్ష–ప్రజలందరికీ శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సీతానగరం మండలంలోని బూర్జలో ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, చిన భోగిలిలో తహసీల్దార్ ఎన్వీ రమణ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభల్లో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా బూర్జలో మాట్లాడుతూ ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్హులైనవారిని గుర్తించి మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో సమస్యలు 95 శాతం వరకూ పరిష్కరించినట్లు చెప్పారు. మిగిలిన 5 శాతం పనులు సాంకేతికపరమైన సమస్యలు ఉత్పన్న కావడంతో పరిష్కారం కాలేదన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడానికి జగనన్న సురక్ష పథకం ద్వారా అధికారులు, గ్రామ వలంటీర్లు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పని చేసి ప్రజల సమస్యలను సచివాలయాల్లో పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.దాసు, వ్యవసాయ సలహాకమిటీ చైర్మన్ వి నాగేశ్వ రరావు, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బి. శ్రీరాములు, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, ఎంపీటీసీ జి.చిన్నం నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ టి. సూరపునాయుడు, ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఆర్‌ఐ ఎస్ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పి.ఈశ్వరనారాయణ, పార్ధసారథి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


సీతానగరం: బూర్జలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

లబ్ధిదారులకు శ్రీరామరక్ష

పార్వతీపురం టౌన్: జగనన్న సురక్ష ప్రజలందరికీ రక్ష, లబ్ధిదారులకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. వలంటీర్లు ప్రతి ఒక్క కుటుంబ సభ్యుని అవసరాలను స్వయానా గుర్తించి వారికి జగనన్న సురక్ష క్యాంప్ కార్యక్రమం ద్వారా మేలు జరిగేలా చూడడమే మన విధి అన్నారు. పార్వతీపురం మండలం, పెదమరికి సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంప్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన 11రకాల సేవల ధ్రువీకరణ పత్రాలను ఆర్జీదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, నాయకులు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సుకోసమే జగనన్న సురక్ష

ప్రజలందరి శ్రేయస్సుకోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మంగళవారం స్థానిక పురపాలకసంఘం అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జి.గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు యిండుపూరు గున్నేశ్వరావు, రుక్మిణి తదితరులు ఉన్నారు.

జగనన్న పాలనలో జనానికి రక్ష


దరఖాస్తుదారుకు ధ్రువపత్రాన్ని అందజేస్తున్న డిప్యూటీసీఎం పీడిక రాజన్నదొర

• డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు: జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో జనమంతా సురక్షితంగా ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందుతున్నాయని డిప్యూటీసీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. సాలూరు పట్టణం గాంధినగర్–1 సచివాలయంలో జరుగుతున్న జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్‌పర్సన్ జర్జాపుదీప్తి, వైస్‌చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ శంకరరావు, జేసీఎస్ కన్వీనర్ గిరిరఘు, వైఎస్సార్‌సీపీ నాయకులు జర్జాపు సూరిబాబు, గొర్లె జగన్ పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగం...

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరిసీతారామరాజు జిల్లాల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి అవనాపు విక్రమ్ అన్నారు. మున్సిపాలిటిలో గాంధీనగర్–1, మహంతివీధి సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. మామిడిపల్లి, అన్నంరాజువలస సచివాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సువ్వాడ గుణవతమ్మ, రెడ్డి సురేష్, జిల్లా గ్రంథాలయాల చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి, ప్రజాప్రతినిధులు, నాయకులు సువ్వాడ శశికళ, దండి శ్రీనివాసరావు, గణేష్, భరత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు మంజూరైన పత్రాలును పంపిణీ చేశారు.


ధ్రువపత్రాన్ని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ యువజనవిభాగం జోనల్ ఇన్‌చార్జి అవనాపు విక్రమ్

క్లుప్తంగా

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు

మక్కువ: అర్హులందరకీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీటీసీ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చప్పబుచ్చమ్మపేట గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో సిహెచ్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని వారిని వలంటీర్లు గుర్తించగా, జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతీ అర్హునికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోత్స జయలక్ష్మి, వైఎస్.ఎంపీపీ చప్ప అన్నపూర్ణమ్మ, మాజీ సర్పంచ్ చప్ప సూర్యనారాయణ, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు అమ్మ ఒడి కార్యక్రమం

మక్కువ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అమ్మ ఒడి కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్టు ఎంఈవో శ్యామ్‌సుందర్ మంగళవారం తెలిపారు. ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఉదయం పది గంటలకు కార్యక్రమం ప్రారంభం కానున్నట్టు తెలిపారు.

పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో జగన్నాథరావు

మక్కువ: మండల కేంద్రంలోని పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో జగన్నాథరావు మంగళవారం సందర్శించారు. పీహెచ్‌సీలో మందుల నిల్వలు, ఓపీ రికార్డులు, వార్డులను పరిశీలించారు. వైద్యాధికారి హరికృష్ణతో మాట్లాడి సీజనల్ వ్యాధులపై ఆరా తీశారు. అనంతరం ఆశ వర్కర్లతో సమావేశమయ్యారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన అవసరం


మాట్లాడుతున్న ఏఓ ఎస్.అవినాష్

సీతానగరం: గ్రామాల్లో రైతులు స్వయమంగా విత్తనాలు తయారు చేయడానికి అవగాహన కల్పించుకోవాలని ఏఓ ఎస్.అవినాష్ కోరారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా మంగళవారం ఏగోటివలసలో ఆయన రైతులతో కలిసి నారు మడులను సందర్శిమచి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ విత్తనాలు ఉత్పత్తి చేయడానికి అవసరమైన మెలకువలు పాటించాలని రైతులకు సూచించారు. ఏగోటివలసలో 25 మంది రైతులు 25 ఎకరాల్లో రాయితీపై సమకూరిన ఎంటీయూ 1064 ఫౌండేషన్ సీడ్ విత్తనాలు వేశారని, రాబోయే కాలంలో తయారయ్యే ధాన్యం మళ్లీ విత్తనోత్పత్తికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సేవలు మరువలేనివి



రవీంద్రనాథ్‌ను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ దాసు తదితరులు

పార్వతీపురం: ఉపాధ్యాయుడిగా పనిచేసిన కాలంలో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పక్కి రవీంద్రనాథ్ అందించిన సేవలు మరువలేనివని నిర్వాసిత సంఘం రాష్ట్ర కార్యదర్శి, మాజీ సర్పంచ్ బంటు దాసు అన్నారు. మండలంలోని బంటువానివలస పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన రవీంద్రనాథ్‌ను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి.శివన్నాయుడు, జి.సూర్యనారాయణ, ఎ.సరస్వతితో పాటు ఉపాధ్యాయులు పి.వెంకటనాయుడు, కె.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

6న వాహనాల వేలం

గరుగుబిల్లి: స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో సారా కేసుల్లో పట్టుబడిన ఆరు ద్విచక్ర వాహనాలను ఈనెల 6న స్టేషన్ ఆవరణలో వేలం వేయనున్నట్లు ఎస్సై ఎం.రాజేష్ మంగళవారం తెలిపారు. చినమేరంగి, పాలకొండ, ఎస్‌డీపీఓ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సమక్షంలో వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనాలని కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎంఈఓలు

పార్వతీపురంటౌన్: నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎంఈఓలు కృషి చేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. ఈ మేరకు ఇటీవల పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో నూతనంగా నియమితలైన ఎంఈఓలు మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి దుశ్శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో బలిజిపేట, పార్వతీపురం, సీతానగరం ఎంఈఓలు సామల సింహాచలం, కె. శ్రీనివాసరావు, వై.విమలకుమారి, కర్రి ప్రసాదరావు, సూరి దేముడు, ఎం వెంకటరమణ ఉన్నారు.


ఎమ్మెల్యే జోగారావును సత్కరిస్తున్న ఎంఈఓలు

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు


ఫిజియోథెరపీ సేవలందిస్తున్న డాక్టర్ అఖిల్

గరుగుబిల్లి: దివ్యాంగులు ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని ఫిజియోథెరపిస్ట్ అఖిల్ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పలువురు చిన్నారులకు మంగళవారం ఫిజియోథెరపీ సేవలందించారు. ప్రతీ మంగళవారం భవిత కేంద్రంలో దివ్యాంగుల సౌకర్యార్థం ఫిజియోథెరపీ సేవలు అందించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు ఫిజియోథెరపి ఒక వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు వీర్రాజు, విజయలలిత తదితరులున్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి


ఉరిటి రామారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే కళావతి

వీరఘట్టం: పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు, గరుగుబిల్లి మండల ఎంపీపీ ఉరిటి రామారావు మంగళవారం ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిని వండవ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో బీసీలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆయన్ను సత్కరించారు. ఆయనతో పాటు పార్వతీపురం మన్యం జిల్లా కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడు అందవరపు కోటేశ్వరరావు ఉన్నారు.

రక్తహీనత నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

• డీఐఓ జగన్మోహన్‌రావు

సీతానగరం: ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులో భాగంగా గ్రామాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వైద్యారోగ్యశాఖ అధికార సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఇమ్యునైజేషన్(డీఐఓ) అధికారి టి.జగన్మోహన్‌రావు అన్నారు.ఆశాడేను పురస్కరించుకుని మంగళవారం సీతానగరం పీహెచ్‌సీలో వైద్యాధికారి శిరీష, పెదంకలాం పీహెచ్‌సీ డాక్టర్ రాధాకాంత్ ఆధ్వర్యంలో సిబ్బందికి అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, గర్భిణులు, కిశోరీ బాలికలలో రక్తహీనత నివారణకు పౌష్టికాహారం అందివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆశా యాప్‌లో ఆరోగ్య సేవల నమోదు ప్రక్రియ, గ్రామాల్లో గర్భ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉండేలా, ఎన్వీడా సర్వే, కుటుంబ సంక్షేమ పద్ధతులు తదితర అంశాలపై ఆరాతీశారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, బాలింతలు, సీజనల్ వారీగా వస్తున్న వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆశ వర్కర్లు ముందుగా ప్రాథమిక సేవలందించాలని కోరారు. అలాగే అనారోగ్యానికిగురై కదలలేని స్థితిలో ఉన్న రోగులకు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స పొంది ఇళ్లకు చేరినవారి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఐఓ డాక్టర్‌టి.జగన్మోహన్‌రావు

ప్రకృతి సాగులో మహిళా సంఘాల పాత్ర కీలకం

గరుగుబిల్లి: ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘాల పాత్ర కీలకమని జిల్లా అడిషనల్ డీపీఎం ఎన్.ధనుంజయరావు అన్నారు. మండలంలోని ఉల్లిభద్ర, దత్తివలస గ్రామాల్లో స్వయం సహాయక సంఘ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల పరిధిలో ఉన్న సంఘాల సభ్యులు వారికున్న భూమిలో ప్రకృతి వ్యవసాయ విధానంతో సాగు చేయాలని సూచించారు. విత్తన శుద్ధి చేయడం, జీవామృతాలు వినియోగంతో ఎలాంటి రసాయన ఎరువులు, పురుగు మందులు వాడాల్సిన అవసరం ఉండదన్నారు. పెరటి తోటల సాగుతో కుటుంబానికి కావాల్సిన కూరగాయలు, పండ్లు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ దేవీప్రసాద్, జి.అన్నపూర్ణ, జి.పోలినాయుడు తదితరులున్నారు.


మహిళాసంఘ సభ్యులతో సమీక్షిస్తున్న ఏడీపీఎం ధనుంజయరావు

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

బలిజిపేట: ప్రభుత్వం అందిస్తున్న మంచి పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఎంఈఓ సింహాచలం సూచించారు. ఈ మేరకు బలిజిపేట ప్రాథమిక పాఠశాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా పర్యవేక్షించారు. ముందుగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్నభోజన పథకం మెనూ ప్రకారం ఉన్నదీ లేనిదీ తనిఖీ చేశారు. సిబ్బందికి కొన్ని సూచనలు అందించారు. ప్రభుత్వం అందిస్తున్న రాగిజావ, చిక్కీలను క్రమం తప్పకుండా అందించాలని చెప్పారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న ఎంఈఓ సింహాచలం

పోరాట యోధుడు అల్లూరి


అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎంఈఓ, ఉపాధ్యాయులు

బలిజిపేట: బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని ఎంఈఓ ఎస్.సింహాచలం కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతి కార్యక్రమాన్ని బలిజిపేట ఎంఆర్‌సీ వద్ద, పెదపెంకి రెండవ నంబర్ పాఠశాల వద్ద మంగళవారం నిర్వహించారు. ఎంఆర్‌సీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ గొప్ప పోరాటయోధుడు, దేశభక్తి కలిగిన గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని గుర్తు చేశారు. చదువుపై కన్నా ఆయనకు సన్యాసం, ప్రజాసేవ పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేదన్నారు. అలాగే రెండవ నంబర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరి కృషి ఎనలేనిది

పార్వతీపురం టౌన్: దేశంకోసం, ప్రజల కోసం అల్లూరి చేసిన కృషి ఎనలేదినని ఆర్డీఓ హేమలత అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో సీతారామరాజు చిత్రపటంవద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించిందన్నారు.


సీతారామరాజు చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఆర్డీఓ హేమలత

దోమల నిర్మూలనతో డెంగీ అంతం

గుమ్మలక్ష్మీపురం: డెంగీ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తాడికొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.బుద్దేశ్వరరావు అన్నారు. పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి మంగళవారం తాడికొండ గ్రామంలో డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగీ వ్యాప్తికి దోమలు వాహకాలుగా పనిచేస్తాయని, కాబట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణంలో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం మానవహారంగా ఏర్పడి డెంగీ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, ఎంపీహెచ్ఈఓ సింహాచలం, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ.లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


గుమ్మలక్ష్మీపురం: మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

కుశిమిలో..

సీతంపేట: మండలంలోని కుశిమి పీహెచ్‌సీ వద్ద ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం డెంగీ నివారణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌యూనిట్ ఆఫీసర్ జె.మోహనరావు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి రవీంద్ర, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

విజయనగరం: ఆకలితో ఏ కుటుంబం అలమటించ రాదని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెత్సా సత్యనారాయణ మూర్తి అన్నారు. సంఘం కార్యాలయంలో 108 మంది పేదలకు బియ్యం మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వస్త్ర వ్యాపారులు మాటూరు మురళీకృష్ణ, నూకరత్నం పాల్గొని బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘానికి రూ.10 వేలు విరాళంగా అందించారు.